# ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- కారు గుర్తుకు ఓటేసి గులాబీ పార్టీని ఆశీర్వదిద్దాం
- కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే అంధకారమే..



కడ్తాల్: రావిచేడ్‌లో ఇంటింటి ప్రచారంలో ఎంపీటీసీ గోపాల్, నాయకులు



ఆమనగల్లు(మాడ్గుల): బ్రాహ్మణపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షురాలు చలికంటి ఆదిలక్ష్మి

కడ్తాల్, నవంబర్ 24: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్, రావిచేడ్, టాక్‌రాజ్‌గూడ, కొండ్రిగానిబోడుతండా, పిల్లిగుండ్లతండా, రేఖ్యాతం డా పంచాయతీల్లో బీఆర్‌ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. నాయకులు గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. 50ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు గ్రామాలు, తండాలను అభివృద్ధి చేయలేదని, పేదలను పట్టించుకున్న పాపానపోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కి ఓటేస్తే చీకటి రోజులు మళ్లీ వస్తాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, హరిచంద్ నాయక్, ఎంపీటీసీలు గోపాల్, ప్రియ, ఉప సర్పంచులు జైపాల్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీనూనాయక్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, గంప శ్రీను, చెన్నయ్య, రంగయ్య, రాజు, రమేశ్, రవికుమార్, మోబీన్, శ్రీశైలం,గణేశ్‌గౌడ్, రామచంద్రయ్య, రవి, నాగార్జున్,భిక్షపతి, జంగయ్య, యాదయ్య పాల్గొన్నారు.

**మాడ్గుల మండలంలో..**

ఆమనగల్లు (మాడ్గుల), నవంబర్ 24: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటు వేస్తే అంధకారమే అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షురాలు చలికంటి ఆదిలక్ష్మి అన్నారు. బీఆర్‌తోనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. మాడ్గుల మండలంలోని బ్రాహ్మణపల్లిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షురాలు చలికంటి ఆదిలక్ష్మి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు, అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్నా మ్యానిఫెస్టోను ప్రతి ఓటరుకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను గెలిపియాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, సీం కేసీఆర్ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ఆసరా పించ న్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మరెన్నో సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు.

## ప్రతి గడపనూ తట్టాలి

- బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించాలి
- కార్యకర్తల సమావేశంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, నవంబర్ 24: బీఆర్‌ఎస్ ప్రతి కార్యకర్త ప్రతి గడపను తట్టాలి.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమాల పథకాలు వివరించాలి.. బీఆర్‌ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని వైఆర్‌ఆర్ కాంప్లెక్స్‌లోని బీఆర్‌ఎస్ నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడారు. ఎన్నికల వరకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని చెప్పారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు చేసే అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పేర్కొన్నారు. కొత్త, పాత అని లేకుండా అందరు కలిసికట్టుగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, ప్రచారంలో వారి సాయం తీసుకోవాలని చెప్పారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు అత్యధిక ఓట్లు వచ్చేలా కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు సైదులు, శేఖర్ పాల్గొన్నారు.

**క్రిస్టియన్లకు అండగా ఉంటాం..**

బీఆర్‌ఎస్ పార్టీ క్రిస్టియన్లకు అండగా ఉంటుందని కల్వకుర్తి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన జరిగిన క్రిస్టియన్ మైనార్టీల సమావేశానికి రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హాజరయ్యారు. తనకు మద్దతుచ్చి ఆశీర్వదించాలని కోరారు. మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగం కావద్దు.. ఆలోచించి ఓటేయండి



సంకటోనిపల్లిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ కమఠం రాధమ్మ

ఆమనగల్లు, నవంబర్ 24: ఓటర్లు ఆగం కాకుండా ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని పోలేపల్లి ఎంపీటీసీ సభ్యుడు దోనాదుల కుమార్ అన్నారు. ఆమనగల్లు మండలంలోని 13 గ్రామపంచాయతీలతో పాటు మున్సిపాలిటీలోని 15 వార్డులలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు, అధికారంలోకి వస్తే ఆమలు చేస్తామన్నా ప్రజారంజక మ్యానిఫెస్టోను ప్రతి ఓటరుకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ హయంలో జరిగిందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి, కల్వకుర్తిలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఎమ్మెల్యే కావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, కౌన్సిలర్ కమఠం రాధమ్మ, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, నాయకులు వస్పుల సాయిలు, గుత్తి బాలస్వామి, వెంకటయ్య, జహంగీర్, వంకేశ్వరం భీమయ్య, జయరాం, జంతుక అల్లాజీ, ఎనుమల్ల రమేశ్, తోట కృష్ణ, బీఆర్‌ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మరోమారు ఆదరించండి

- కల్వకుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- మసీదుల బయట ఎన్నికల ప్రచారం



కల్వకుర్తిలో మసీదుల బయట ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, నవంబర్ 24 : రాష్ట్రంలో ముస్లిం సోదరులకు అండగా ఉండటంతో పాటు వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మసీదుల బయట బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి బీఆర్‌ఎస్ మానిఫెస్టో కరపత్రాలను ముస్లిం సోదరులకు పంచుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థినైన తనకు ఓటు చేయాలని ఎమ్మె ల్యే జైపాల్ యాదవ్ అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ పార్టీ లౌకికభావాలు ఉన్న పార్టీ అని, అన్ని మతా ల ప్రజలను సమానదృష్టితో చూస్తుందని చెప్పా రు. రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్‌తోఫాలు ముస్లిం కుటుంబాలకు ఇచ్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే వివరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన సంక్షేమ పథకాలు, రాబోయే ప్రభుత్వం లో ఇవ్వబోయే సంక్షేమ పథకాలను ముస్లిం సోదరులకు వివరించారు. కల్వకుర్తి మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చామని, పట్టణాన్ని అన్నింటా అభివృద్ధి చేశామని, ప్రతి కాలనీలో ప్రగతి పరుగులు పెట్టించినట్లు గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే గారడీ మాటలు నమ్మవద్దని, వారికి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని హెచ్చరించారు. తనను ఆశీర్వదించి, కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కో రారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, మార్కెట్ చైర్మన్ శ్రీశైలం, బీఆర్‌ఎస్ నా యకులు మనోహర్‌రెడ్డి, బావండ్ల మధు, గోపాల్‌తో పాటు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లోకి భారీగా వలసలు

కడ్తాల్, నవంబర్ 24: ప్రతిపక్షాలు ప్రకటించిన అబద్ధపు హామీలను నమ్మితే గోస తప్పదని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మైసిగండి, సాలార్‌పూర్‌కు చెందిన శ్రీరాములు, శ్రీకాంత్, శ్రీను, విజయ్, వినోద్, జైలాల్‌సింగ్, మల్లేశ్, నిఖిల్, కోటేశ్, మహేశ్, ప్రవీణ్, భరత్, ఉమేశ్, చిన్నా, పవన్, రాజేశ్‌తోపాటు మరో వంద మంది కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువ కార్యకర్తలు జెడ్పీటీసీ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికీ జెడ్పీటీసీ గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమని తెలిసి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచులు లక్ష్మీనర్సింహారెడ్డి, తులసీరాంనాయక్, హరిచంద్‌నాయక్, ఎంపీటీసీ ప్రియారమేశ్‌నాయక్, ఉప సర్పంచ్ జైపాల్‌రెడ్డి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, రాజేందర్, గణేశ్, నాగప్ప, పంతూనాయక్, శ్రీను, కుమార్ పాల్గొన్నారు.

## రూ.35లక్షలు పట్టివేత

- కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థికి చెందినవిగా అనుమానం

కందుకూరు. నవంబర్ 24 : కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫార్మాసిటీ రోడ్డులో హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు తరలిస్తుండగా ఎల్‌బీ నగర్ ఎస్‌ఓటీ పోలీసులు కారును తనిఖీ చేయగా అందులో రూ.35లక్షలు లభ్యమయ్యాయి. ఈ డబ్బులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డివిగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీటిని స్వాధీనం చేసుకొని కందుకూరు పోలీసులకు అప్పగించారు. డబ్బులను తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటర్లను కొనుగోలు చేయడానికి తీసుకువెళ్తున్నట్లు చర్చించుకుంటున్నారు. పట్టుబడిన ముగ్గురు వ్యక్తుల్లో యాదగిరిరెడ్డి కడ్తాల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిచ్చానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాట నర్సింహ, ముదిరాజ్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడని స్థానికులు తెలిపారు.

**PRAGNA COLLEGE OF EDUCATION**
**(APPROVED BY NCTE & AFFILIATED BY OU)**
**SEETHARAMPET (V), IBRAHIMPATNAM (M), RANGA REDDY (DIST)**
**B.ED (2023-2024) SPOT ADMISSIONS NOTIFICATION**
**B.ED TOTAL VACANCY SEATS - 01**

The Following Candidates Have Not Reported, So Their Admission Stands Cancelled. If They Do Not Report On Or Before 01-12-2023, The Vacant Seats Will Be Filled By Spot Admission On 02-12-2023 At 10:00 AM In College Premises

| S.NO | RANK | HALLTICKET NO | NAME OF THE | METHODOLOGY CANDIDATE | ALLOTMENT DETAILS |
|---|---|---|---|---|---|
| 1 | 4320 | 2315302616 | ARUPULA GOUTHAMI | MATHEMATICS | REG_SC_OU_ FEMALE |

**LEFT OVER SEATS: 01**

**NOTE:** All Vacancies Will Be Filled Through Spot Admissions As Per The Guide Lines Issued By The Convener Edcet- 2023 Spot Admission At The College Premises On 02-12-2023 Between 5:00 PM Eligible Candidates May Approach Along With Relevant Original Certificates In The College.

Sd/- **PRINCIPAL,** 9848066101,7013983302